**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేదీ : జూలై 28, 2017.

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు శ్రీకాకుళం జిల్లా రణ స్థలం మండలం గూడెం కొండను కేటాయించవద్దని కోరుతూ...**

శ్రీకాకుళం జిల్లా కొవ్వాడలో అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసేందుఢ రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌పిసిఐఎల్‌కు 450 ఎకరాల గూడెం కొండ (కొవ్వాడ కొండను) కేటాయించింది. ఈ కొండ ప్రాంతంలో అణువిద్యుత్ కేంద్ర వ్యర్థాలను భూమిలో పాతిపెడతారని చెబుతున్నారు. దాని వల్ల చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు, పర్యావరణానికి సమస్యలు వస్తాయి. దీనిపై ప్రభుత్వం సామాజిక అధ్యయనం నిర్వహించకుండానే ఏకపక్షంగా కేటాయించింది. ప్రజలంతా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో గూడెం కొండను కేటాయించడం సమంజసం కాదు. పైగా చట్టవిరుద్ధం.

ఇప్పటి వరకు ఎన్‌పిసిఐఎల్ అణువిద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఎటమిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు (ఎఇఆర్‌బి) నుండి అనుమతి పొందలేదు. అయినా ప్రభుత్వం కొవ్వాడ కొండను కేటాయించడమే కాకుండా మిగిలిన భూమి 2073.5 ఎకరాలు రైతులనుండి బలవంతంగా తీసుకుని మూడు నెలల్లో ఎన్‌పిసిఐఎల్ అప్పగించాలనడం ప్రభుత్వం ఏకపక్ష ధోరణిని ప్రదర్శిస్తున్నట్లు భావించాల్సి వుంటుంది.

న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లలో ప్రమాదాలు జరగవని చెప్పడం వాస్తవాల్ని కప్పిపెట్టడమే. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చుకంటే థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు ఎక్కువ అవుతుందని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో మరింత ఎక్కువ ఉత్పత్తి ఖర్చయ్యే అణు విద్యుత్ ప్లాంటును నిర్మించ పూనుకోవడంలోని ఔచిత్యం ఏమిటని శాస్త్రవేత్తలు, మేధావులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉత్పత్తి ఖర్చు సుమారు యూనిట్ రూ.10.50లు అవుతున్న తరుణంలో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. యూనిట్ ఖర్చేగాక అణువిద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు కూడా భారీగా పెట్టుబడులు అవసరం. చౌక విద్యుత్ తయారవుతున్న ఈ కాలంలో భారీ పెట్టుబడులతో ఎక్కువ ఖర్చుతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం విజ్ఞత అనిపించుకోదు.

కావున ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా వెంటనే చర్యలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి